నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 27 మే 2025 పేజీలు 8





# పుస్తక రూపంలో జిల్లా ప్రగతి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ



వివరాలు 2లో...

# వీఐపీ దర్శనాల్లో మార్పులు

- భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు
- దుర్గాఘాట్‌నూ మరింతగా విస్తరిస్తాం
- దసరా నాటికి అన్నదానం, లడ్డూ తయారీ భవనాలు అందుబాటులోకి తెస్తాం
- దుర్గగుడి ఈవో వి.కె.శీనా నాయక్



వివరాలు 2లో...



# దర్శనవేళలు పునః పరిశీలన చేయాలి..?

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో మధ్యాహ్న దర్శనాలు నిలిపివేతతో భక్తుల ఇక్కట్లు...? 2

యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు

# మానసిక ఆరోగ్యం



- ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర
- 26 జిల్లాల్లో, 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రచార కార్యక్రమాలు
- కనీసం రెండు కోట్లమందికి యోగాను చేరువచేసేందుకు కృషి
- ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 26, మేజర్ న్యూస్ :** శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) మిగతా 2లో



మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు

# టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి సంబంధిత అధికారులతో మంగినపూడి బీచ్ ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల మొదటి వారంలో జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలను కట్టుదిట్టంగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, బీచ్ కబడి, కయాకింగ్, పోటీల నిర్వహణ, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్లు, వేదికలు, విద్యుత్ దీపాలు అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. వీటన్నిటిని ఏర్పాటు చేయుటకు 2

# రోజురోజుకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరం

2లో



వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించేందుకు

## టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

వీలుగా టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. పర్యాటక శాఖ, బ్రేవరేజెస్ కార్పొరేషన్ సమకూర్చే నిధులతో టెండర్లను ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందుకోసం సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని అందులో మెప్మా, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.ఆ కమిటీ బీచ్ లో ఏర్పాటు చేయవలసినా వసతులకు సంబంధించి ధరలు నిర్ధారించి త్వరితగతిన టెండర్లు పిలవాలన్నారు. బీచ్ ఉత్సవాలలో చేస్తున్న ఏర్పాట్లకు సంబంధించి ఖర్చు కాగల అంచనా వివరాలను పొందుపరుస్తూ పర్యాటక శాఖకు, బ్రేవరేజెస్ కార్పొరేషన్‌కు పంపుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మెప్మా పీడీ సాయిబాబు, పంచాయతీరాజ్ ఎస్ ఇ రమణ రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పుస్తక రూపంలో జిల్లా ప్రగతి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ప్రగతిని పుస్తక రూపంలో తీసుకురానున్నామని, అందుకు సంబంధించిన ప్రగతి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పుస్తకం తయారీ కోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమర్పించవలసిన ప్రగతి నివేదికపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సర కాలంగా సాధించిన ప్రగతిపై ఒక పుస్తకం తయారు చేస్తున్నామని, వివిధ ప్రభుత్వ శాఖలు అందుకు సంబంధించిన వివరాలను త్వరితగతిన సమర్పించాలన్నారు. ఆయా శాఖలు చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులను తెలియజేస్తూ క్లుప్త నివేదికను అందించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య, జిల్లా పంచాయతీ, ఉపాధి హామీ పథకం, డి ఆర్ డి ఏ, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, పీఎం సూర్యఘర్, వరదల సమయంలో అందించిన సేవలు, వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు ఉపాధి కల్పన, రహదారులు భవనాలు, గృహ నిర్మాణం తదితర శాఖలు ప్రత్యేక దృష్టి సారించి నివేదికను సిపిఓ కి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ ఇంచార్జి సీఈఓ ఆనంద్ కుమార్, సిపిఓ ఎస్ భీమరాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, డీఈవో పీవీజే రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, డిపిఓ జే అరుణ, డ్వామా,డిఆర్డిఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిఎస్ఓ వి పార్వతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యానంద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, అటవీ శాఖ అధికారిణి సునీత తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వీఐపీ దర్శనాల్లో మార్పులు

**భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు**

**దుర్గాఘాట్‌నూ మరింతగా విస్తరిస్తాం**

**దసరా నాటికి అన్నదానం, లడ్డూ తయారీ భవనాలు అందుబాటులోకి తెస్తాం**

**దుర్గగుడి ఈవో వి.కె.శీనా నాయక్**

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వీఐపీ దర్శనాలని ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు రద్దు చేయడం జరిగిందని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈవో డిప్యూటీ కలెక్టర్ శీనానాయక్ తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన అన్ని మౌలిక సదుపాయాలు సౌకర్యాలు భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలోనీ మహామండపం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ & డిప్యూటీ కలెక్టర్ వి. కె. శీనానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండోవ అతిపెద్ద దేవస్థానం దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమని, వేలాదిగా అమ్మ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని తెలిపారు. రెండు వారాలుగా అనేక అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 3,4,5 తేదీలలో నవ గ్రహముల పునః ప్రతిష్ఠ చేయడం జరుగుతుందని వెల్లడించారు. మహా మండపం, పూజ మండపం వాటిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దుర్గా ఘాట్ ను కూడి వైపుకు విస్తరించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అదేవిధంగా దేవస్థానంలో జరుగుతున్న అన్నదానం భవనం, లడ్డూ తయారీ భవనం దసరా నాటికి వినియోగంలోకి తేవడానికి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. రాతి యాగశాల, పూజా మండపాలు శ్రావణమాసం లోగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అదేవిధంగా ఇంద్రకీలాద్రి పై దుర్గమ్మ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు తెలిపారు.

**ప్రత్యేక ట్రైనర్లతో జిల్లాలో కార్యక్రమాలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి: ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్**

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతోందన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలు నేర్పిస్తున్నామన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష విద్యార్థుల కళాత్మక యోగా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామశేషిహ, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. రమేష్ కొల్లేటి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు భాగస్వాములయ్యారు.

# రోజురోజుకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు రోజురోజుకు ముమ్మరం అవుతున్నాయి. వచ్చే జూన్ నెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నంలో జరిగే యోగ కార్యక్రమాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటుండడం రాష్ట్రానికే గర్వకారణంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఆరోజున రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజానీకం పాల్గొనే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కృష్ణాజిల్లాలో దాదాపు 8 లక్షల మంది పాల్గొనే విధంగా ఈనెల 21వ తేదీ నుండి వచ్చే జూన్ నెల 21వ తేదీ వరకు పలు యోగా కార్యక్రమాలు జరిగే విధంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తుంది. ఈనెల 25వ తేదీ ఆదివారం వరకు సెలవుల్లో ఉన్నప్పటికీ జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు తదితర జిల్లా అధికారులకు యోగాంధ్ర కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు.వాస్తవానికి జిల్లా కలెక్టర్ గత సంవత్సరం జూలై మాసంలోనే యోగా సాధన వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని గుర్తించి యోగ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అధికారులతో సహా ఉద్యోగులందరికీ యోగాసభ ఆధ్వర్యంలో యోగా గురువులు చింతయ్య ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులను మొదట్లో నగరంలోని జెడ్పీ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేశారు. కలెక్టర్గా ఎంతో పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఆ శిక్షణా తరగతుల్లో తాను స్వయంగా పాల్గొంటూ యోగా సాధన చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. అనంతరం నగరంలోని ఉదయపు నడక మిత్రమండలి భవనంలో జరిగే శిక్షణ తరగతుల్లో కూడా జిల్లా కలెక్టర్ క్రమం తప్పకుండా పాల్గొంటూ యోగా సాధన కొనసాగించారు.ఇటీవల సెలవుల్లో వెళ్ళిన తరువాత సోమవారం మరల యోగాసభ ఆధ్వర్యంలో నగరంలో ఉదయం నడక మిత్రమండలి భవనంలో నిర్వహించే యోగ సాధనలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యోగా ప్రోటోకాల్ ప్రకారం వజ్రాసనం, త్రికోణాసనం, వజ్ర శశాంకాసనం, అర్థ ఉష్ట్రాసనం, పూర్ణ ఉష్ట్రాసనం వంటి వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు చాలా చక్కగా ఖచ్చితమైన పద్ధతిలో చేసి అందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కలెక్టర్గా ఎంతో పని ఒత్తిడి ఉన్న లెక్కచేయకుండా యోగ ప్రోటోకాల్ అనుసరించడం చెప్పుకోదగ్గ విశేషం జిల్లా కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని అధికారులు ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ప్రజలందరూ కూడా మన ఆరోగ్యం మన చేతిలో ఉంది అనే నినాదంతో యోగాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొని జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ముందడుగు వేయాల్సి ఉంది. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకుని వచ్చే జూన్ 21వ తేదీన జరిగే యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు సంసిద్ధం కావాల్సి ఉంది. ఈనెల 21వ తేదీ 27వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్ నుండి సాయిబాబా దేవాలయం వరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో యోగ పై పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది ఈ ర్యాలీలో అధికారులు తోపాటు ఉద్యోగులతో పాటు యోగ గురువులు శిక్షకులు యోగా సంస్థలు ప్రజానీకం కూడా పెద్ద ఎత్తున విరివిగా పాల్గొని జయప్రదం చేయాల్సి ఉంది. ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండలాల స్థాయిలో గ్రామస్థాయి ట్రైనర్లకు యోగ పై శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. అనంతరం గ్రామస్థాయి ట్రైనర్లు యోగ పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగిస్తారు. ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో,6వ తేదీన,నాట్య కళాక్షేత్రమైన కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రంలో, 13వ తేదీన ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో, 19 వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రాంగణంలో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

# దర్శనవేళలు పునః పరిశీలన చేయాలి..?

**శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో మధ్యాహ్న దర్శనాలు నిలిపివేతతో భక్తుల ఇక్కట్లు...?**

**పెనుగంచిప్రోలు, మే 26,మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిదేవాలయం తర్వాత అత్యంత ప్రాశస్త్యమైన దేవాలయం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం. కల్పవల్లిగా భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి నానాటికి వేలాదిగా భక్తుల సంఖ్య పెరిగింది. అయితే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో మాత్రంఆది,శుక్రవారం మినహా మిగతా రోజుల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు దర్శనాలు నిలిపి వేస్తున్నారు. ఈ దేవాలయానికి భక్తులు తెలుగు రెండు రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వస్తూ ఉంటారు. దూర ప్రాంతాల నుండి రావాలంటే 12 గంటల వరకు సమయం పడుతుంది.భక్తులు పొంగళ్ళు చేసుకొని అమ్మవారి దర్శనానికి వెళ్లేసరికి ఆలయం తలుపులు మూసి వేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి దేవాలయ తలుపులు మూసి వేయడంతో భక్తులు రెండు గంటల పాటు దేవాలయంలోనే అమ్మవారి దర్శనం కోసం పిల్లాపాపలతో పడిగాపులు పడాల్సి వస్తుంది. అసలు ఆ టైంలో ఆలయంలో అమ్మవారికి ఎటువంటి ప్రత్యేక పూజలు నిర్వహించరు, మరి ఎందుకు ఆలయ తలుపులు మూసి వేస్తున్నారని భక్తులు ప్రశ్నిస్తున్నారు.విజయవాడ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో సైతం మధ్యాహ్నం 12 45 నిమిషాలకు నివేదన కోసం కొద్ది సేపు బ్రేక్ ఇస్తారు. అంతేతప్ప గంటల తరబడి దేవాలయాన్ని మూసివేయరు. పెనుగంచిప్రోలు అమ్మవారి దేవాలయం అధికారులు ఈ నిబంధన పెట్టడం వలన భక్తులు దూర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారి దర్శనానికి ఆలస్యం అవటం వలన ఇబ్బందులు పడటమే గాక తిరుగు ప్రయాణంలో రాత్రిపూట పలు ప్రమాదాలకు కూడా గురవుతున్నారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కూడా ఇంత బ్రేక్ ఇవ్వరు. ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఇలాంటి అవకాశం ఉన్నప్పుడు పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో కూడా అలాంటి అవకాశం కల్పించాలని,దేవాదాయ శాఖ అధికారులు, వైదిక కమిటీ, పాలక మండలివారు, ఒకసారి పునః పరిశీలన చేసి అమ్మవారికి నివేదన సమయంలో కొద్దిసేపు మాత్రం బ్రేక్ ఇచ్చి మిగతా సమయంలో భక్తులకు అమ్మవారి దర్శనాలను ఏర్పాటు చేయాలని అమ్మవారి భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఆవేదనను ఆలకించారు.. ట్రై సైకిళ్లు అందించారు..



**విజయవాడ, మే 26, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల ఆవేదనను ఆలకించి ఆపై సత్వరం స్పందించి మూడు చక్రాల సైకిలును అందజేసి జీవిత మార్గానికి బాట వేసిన జిల్లా యంత్రాంగం.. ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దివ్యాంగుల జీవన మార్గానికి బాటలు వేసింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఒక కార్యక్రమాన్ని ముగించుకొని పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో దివ్యాంగుణ్ని చూసి చలించి అతని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించి అదేరోజు బాధితునికి మూడు చక్రాల సైకిల్‌ను అందించిన వార్తా కథనాన్ని చూసి అదే పరిస్థితిలో ఉన్న మరికొందరు తమకు కూడా న్యాయం జరుగుతుందనే ఆశతో మే 12వ తేదీన జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్‌లు తాము నిరుపేద కుటుం బాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వా రా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీని పై స్పందిం చిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికా రి దివ్యాం గుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్ లో ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

### పీజీఆర్ఎస్ ద్వారా 167 అర్జీల స్వీకరణ

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 167 అర్జీలు స్వీకరించినట్లు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 65, పోలీస్ 30, ఎంఏయుడి 14, పంచాయతీరాజ్ 6, సర్వే 4, డిఆర్‌డిఏ 5, వైద్య ఆరోగ్యం 2, హౌసింగ్ 8, ఏపీసీపీడీసీఎల్ 2, డ్వామా 2, జలవనరులు 2, బీసీ కార్పొరేషన్‌కు7, ఎస్సీ కార్పొరేషన్ 1, వ్యవసాయం 2, గ్రామ, వార్డు సచివాలయాలు 3, ఉపాధి కల్పన 1, మార్కెటింగ్ 2, ఆర్‌డబ్ల్యూఎస్ 1, ఆర్ అండ్ బీ 3, నైపుణ్యాభివృద్ధి 1, సాంకేతిక విద్య 1, విభిన్న ప్రతిభావంతులు 1, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3, బ్యాంకింగ్ 1 అర్జీలు ఉన్నాయన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# యోగాంధ్ర పోటీల్లో పాల్గొనండి..

**జూనియర్, యంగ్, సీనియర్ గ్రూప్ కేటగిరీల్లో పోటీలు**

**గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, మే 26, మేజర్ న్యూస్ :** యోగాసనాల విశిష్టత గురించి ఆలోచింపజేసేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు యోగాంధ్ర-2025 పోటీలను నిర్వహించి, విజేతలను సత్కరించడం జరుగుతుందని.. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయని.. గ్రామ స్థాయి విజేతలు మండల స్థాయికి, మండలస్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానిక యోగా (యో గా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.. గ్రామ, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా గ్రామ పంచాయతీకార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా ntrdistyogandhracomp25@gmail.com మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందన్నారు. తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలను తెలియజేయాలని, పోటీలకు సంబంధించి పూర్తి వివరాలకు 79818 78013 (డా. రత్నప్రియదర్శిని) నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 12 అర్జీలు

**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:** పట్టణంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మొత్తం అర్జీలు 12 వచ్చినవి అని తె లి య ఁ జే శా ర ు . రె వి న్యూ డిపార్ట్మెంట్,సర్వే డిపార్ట్మెంట్ -3,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ -1,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ -1,పోలీస్ డిపార్ట్మెంట్ -3,మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ -2సదరు అర్జీలను సేకరించి సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు.

# మహానాడుకు పెద్దఎత్తున తరలి రండి



**వీరులపాడు, మే 26, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జరిగే మహానాడు కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీ నుండి కడపలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ 43 ఏళ్ళ క్రితం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వారి మనసుల్లో సుస్థిర స్థానం పొంది, ఆరాధ్య దైవంగా మారారని పేర్కొన్నారు. మన దేశం సినిమాతో సినీ కెరీర్ ను ప్రారంభించిన ఎన్.టీ.ఆర్ నా దేశం సినిమా అనంతరం రాజకీయాల్లో ప్రవేశించి తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి కేవలం 9 నెలల కాలంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన మహోన్నత వ్యక్తి ప్రజానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. వరి అన్నం లగ్జరీగా ఉండే ఆ రోజుల్లో పేదలందరికీ అందరికి వరి అన్నం అందించాలని లక్ష్యంతో కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ప్రవేశ పెడితే తదుపరి వచ్చిన ఏ ప్రభుత్వం కూడా ఆ పథకాన్ని రద్దు చేసే సాహసం చేయకపోవడం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకం ప్రాధాన్యతను తెలియచేస్తుందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల వారికి తగు అవకాశాలు కల్పిస్తూ వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేశారని చెప్పారు. తదుపరి అధికార పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటి రంగాన్ని ప్రోత్సహించడంతో నేడు మన తెలుగువారు ప్రపంచ దేశాల్లో ఐటీ రంగంలో ఓ వెలుగు వెలుగుతున్నారని శ్రీనివాస్ కుమార్ గుర్తు చేశారు.

గతంలో హైదరాబాద్ నుండి రూ.90 కోట్ల ఉన్న ఐటీ ఎగుమతులను చంద్రబాబు నాయుడు రూ. 2.60 లక్షల కోట్లకు పెంచటం ఆయన పరిపాలన దక్షతకు ఉదాహరణగా పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ దిశగా శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్యకర్తల సంక్షేమం కోసం బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దన కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు ప్రయోజనం కలిగించారని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఒక పండుగ లాంటిదని ఈ పండుగను విజయవంతం చేసేందుకు వీరులపాడు మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఈ సందర్భంగా కొండ్రగుంట పిలుపునిచ్చారు.



## సమస్య ఏదైనా చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృష్ణా పోలీస్ శాఖ మీ ముందుంటుంది

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, సమస్య ఏదైనా చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృష్ణా పోలీస్ శాఖ మీ ముందుంటుంది జిల్లా. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా ఉంటుందని, చిత్తశుద్ధితో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వారి యొక్క ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి సమర్పించగా, ఆ సమస్యను విని సంబంధిత పోలీస్ అధికారికి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

## గిడుగు రుద్రరాజుకు నూతన బాధ్యతలు అప్పగింత

**మధ్యప్రదేశ్ రాష్ట్రంలో "సంఘటన్‌సృజన్ అభియాన్" పరిశీలకులుగా నియమించిన పార్టీ అధిష్టానం**



**విజయవాడ మేజర్ న్యూస్ :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం కోసం పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ పీసీసీ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ మెంబర్ గిడుగు రుద్రరాజును పార్టీ అధిష్టానం అదనంగా మరో బాధ్యతను అప్పగిస్తూ కీలక పదవిలో నియమించింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియమాకానికై ఏఐసీసీ ఏర్పాటు చేసిన "సంఘటన్‌సృజన్ అభియాన్" పేరుతో పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు తనను పరిశీలకులుగా నియమించినట్లు పార్టీ అధిష్టానం నుంచి సోమవారం సమాచారం అందినట్లు రుద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, తనకు అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు రుద్రరాజు ధన్యవాదాలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన గిడుగు రుద్రరాజుకు ఎపిసిసి డేలిగేట్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ఉపాధ్యక్షుడు అడ్మిన్, ఆర్గనైజేషన్ కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున కోకా ఫణిభూషణ్, పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆశీస్సులతో విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని స్థానిక 17 డివిజన్లో "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" కార్యకర్తలకు రాష్ట్రస్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ, మండల డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో వచ్చిన పార్టీ పదవులు పొందిన వారిని స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి వారికి పలు సూచనలు ఇచ్చి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లే విధంగా వారికి సహాయ సహకారాలు అందిస్తానని పార్టీకి ఎల్లవేళలా ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు ముదుకోటి కాసిం, ముఖ్య నాయకులు పాల్గొని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.





# పేద ప్రజల గుండెచప్పుడు.. భావితరాల స్ఫూర్తి దాయకుడు వంగవీటి మోహన రంగా






**గుడ్లవల్లేరులో రంగా, ఎస్వీ, రాయలు విగ్రహాల ఆవిష్కరణ, భారీ బహిరంగ సభ**

**కౌతరంలో కైకాల, వివిం రంగా, చిత్రంలో వివిం రంగా విగ్రహాల ఆవిష్కరణలు**

**ముఖ్య అతిథులుగా వంగవీటి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావులు**

**కాపు యువత, సంఘీయుల, జనసేన, టీడీపీ నేతల, కార్యకర్తల ప్రభంజనం**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** పేద ప్రజల గుండెచప్పుడైన వంగవీటి మోహన రంగా అన్ని తరాలకూ స్ఫూర్తినిచ్చే గొప్ప నాయకుడని వంగవీటి వారసుడు, విజయవాడ తూర్పు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధా కృష్ణ అన్నారు. గుడ్లవల్లేరులో వైఎస్సార్ వంతెనపై గుడ్లవ ల్లేరు కాపు సేవా సమితి ఏర్పాటు చేసిన విగ్రహాల సము దాయాన్ని మాజీ ఏఎంసి ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని మా జీ ఎంఎల్ఏ వంగవీటి రాధాకృష్ణ, విజయనగర సామ్రా జ్యధీశుడు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు విగ్రహాన్ని జనసేన నేతలు ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో, మందుగుండు తో వినువీధి కాంతులు వెదజల్లుతుండగా, భారీ జన సందోహంతో కిటకిటలాడి తొక్కిసలాడిన వైఎస్సార్ వంతె నపై జరిగిన సభలో వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ పదవులు ప్రజలకోసం, ప్రజా సమస్యల పోరాడేందు కేనని నిరూపించిన ఏకైక నాయకుడు రంగా అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత ప్రజలకు రంగాగారి పోరాట పటిమ తెలుసుకాబట్టి, దానిని బిడ్డలైన మీ అందరికీ తెలుపబట్టి, మీరు చూడక పోయినా 38 సం.ల తర్వాత రంగాగారి విగ్రహాన్ని, మహనీయుల విగ్రహాలు నెలకొల్పి భారీ ఎత్తున తరలివచ్చి తమ కుటుంబంపట్ల చూపిన అభిమానంకు కృతజ్ఞుడినన్నారు. అలాగే విగ్రహం వేయ డంతో పని అయిపోలేదంటూనే బాధ్యత తీసుకున్నాం, ఆదర్శంగా భావించాం, అడుగుజాడల్లో నడుస్తాం అని మాట యివ్వడంగా భావించాలన్నారు. కుల, మత, ప్రాం త, రాజకీయాలకు అతీతమైన నాయకులు రంగా ఆశయ సాధనకు కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. సభలో వంగవీటి రంగా, ఎస్వీ రంగారావు, శ్రీకృష్ణదేవరాయల మహనీయుల గురించి, వారి గొప్పతనం గురించి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వర రావు, గు డివాడ జనసేన ఇన్ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతి, జనసేన నాయకులు బండి రామ కృష్ణ, చలమలశెట్టి రాంబాబు, భీమిలి జనసేన ఇన్ఛార్జ్ తదితరులు మాట్లాడారు. తొలుత గుడ్లవల్లేరు కాపు సేవా సమితి నాయకుల సారధ్యంలో భారీ బైక్, కార్ల ర్యాలీతో, డిజె ఎఫెక్ట్స్ తో కాపు యువత, రంగా అభిమానులు, కాపు సంఘ నాయకులు పూల వర్షం కురిపిస్తూ, గజమా లలతో అతిథులైన వంగవీటి రాధాకృష్ణ, వెనిగండ్ల రా ము, రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా కాపు నాయకు లకు ఘనస్వాగతం పలికారు. మూడు గంటలపాటు భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి పేల్చి ఆకాశంను రంగుల కాంతిమయంచేసారు. కనక దప్పుల బృందాలు మరింత సందడిచేసాయి. ఇంతటి మహత్తర కార్యాన్ని తలపెట్టి, ప్రతిష్టాత్మకంగా నిర్మించి, కార్య సాధనతో ఆవిష్కరింప చేసిన గుడ్లవల్లేరు కాపు సేవా సమితి నాయకులు ముప్పిరిశెట్టి శ్రీహరి, చిలంకుర్తి వెంకటేష్, మిరియాల రాజేంద్రప్రసాద్ (ఎంఆర్పీ), సనకా వెంక ట్రామయ్య(నాని), బెజవాడ శ్రీనివాస్, ముత్తిరెడ్డి నారా యణలు తదితర సమితి నాయకుల కృషిని సభికులు అభినందించారు. విగ్రహాల సముదాయం ఏర్పాటుకు అనుమతులిచ్చిన ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, ఎంపి వల్లభనేని బాలశౌరి, ఏఎంసి ఛైర్మన్ వెంకట్రావులకు, నిర్మాణంకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కాపు సేవా సమితి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ యిబ్బందులు తలెత్తకుండా గుడివాడ రూరల్ సిఐ సోమేశ్వరరావు ఎంతో శ్రమించి ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టారు. అతిథుల రాకతో అభిమాన జన సందోహాన్ని కట్టడిచేయలేని నిరుత్తర పరిస్థితి ఏర్పడి ఆవిష్కరణ సభ గందరగోళంగా మారడంతో అసహనం వ్యక్తమయింది. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, జనసేన నేత తోట చిన్నారి, కాపు సంఘనేత పాలేటి చంటి, టీడీపీ ప్రముఖులు పిన్నమనేని బాబ్జీ, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, వల్లభనేని సుబ్బారావు, పోలవరపు వెంకట్రావు, శాయన ప్రసాద్, యువకిశోరం వల్లభనేని కృష్ణప్రసాద్(నాని), కాపు ప్రముఖులు కోలా రాధాకృష్ణనాయుడు, మిరియాల ఆంజనేయులు, పంద్రాజు శ్రీనివాస్, ముద్దినేని శేషు, పడవల ఏడుకొండలు, కొమ్మనబోయిన సత్తిబాబు, అడుసుమిల్లి సాయి, ముప్పిరిశెట్టి శంకర్, మాదాసు ప్రసాద్, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్, గరికపాటి రాంబాబు, తోట ప్రసాద్, పేర్ని యేసుకుమార్, శీరం రమేష్, శాయన దుర్గాప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**చిత్రం గ్రామంలో :** వివిం రంగా విగ్రహాన్ని మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధాకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, వైఎస్సార్సీపీ నాయకులు పాలేటి చంటి, సర్పంచ్ గళ్ళా అక్కయ్య, కోటప్రోలు నాగు, ఎంఆర్పీ, బాడిగ నాని, టీడీపీ యువకిశోరంలు వల్లభనేని కృష్ణప్రసాద్(నాని), కొడాలి రామరాజు లు పాల్గొన్నారు.

**కౌతరం గ్రామంలో :** గ్రామస్తులు ఏర్పాటు చేసిన సినీనటుడు కైకాల సత్యనారాయణ విగ్రహాన్ని భార్య కైకాల నాగేశ్వరమ్మ, వివిం రంగా విగ్రహాన్ని వంగవీటి రాధా లు ఆవిష్కరించారు. సభలో కైకాల సోదరుడు లక్ష్మీనారాయణ, కుమారులు రామారావు, నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, కాంపు సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.



## మహానాడుకు భారీగా తరలివెళ్లిన టీడీపీ నేతలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి అవనిగడ్డ నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.. సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యం వద్ద పారిశ్రామికవేత్త, బొబ్బా గోవర్ధన్ వాహనాలను సమకూర్చగా అవనిగడ్డ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు జండా ఊపి ప్రారంభించారు. అవనిగడ్డ నుంచి 10 కార్లలో పార్టీ నేతలు తరలి వెళ్లగా నియోజకవర్గం నుంచి దాదాపు 50 కి పైగా కార్లలో కార్యకర్తలు మహా నాడుకు వెళ్లారు.. మహానాడు బహిరంగ సభకు వెళ్లే వారి కోసం బొబ్బా గోవర్ధన్ సౌజన్యంతో ఈ నెల 28 వ తేదీ బుధవారం ఆరు మండలాల నుంచి ప్రత్యేకంగా టూరిస్టు బస్సులు ఏర్పాటు చేశామని బహిరంగ సభకు హాజరయ్యే ఉత్సాహం ఉన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు మండల పార్టీ అధ్యక్షులు ను గానీ మండల పార్టీ నేతలను గానీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గాని సంప్రదించాలని కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. బహిరంగ సభకు హాజరయ్యే వారు తప్పక తమ సభ్యత్వ కార్డు గానీ ఆధార్ కార్డు నకలు గాని తీసుకురావాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కర్రా సుధాకర్, పరిసే చలపతి, నాగాంజనేయులు, చిట్టా అన్నపూర్ణయ్య, మేడి కొండ విజయ్, ఇమ్మానియేలు, కోట సాయి, తూమాటి ప్రసాద్, ముప్పరాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాల కీర్తి శిఖరం గాంధీ కొండపై యోగాంధ్ర





**జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 26, మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన శరీరం, ఆరోగ్యవంతమైన మనస్సు కలిగి ఉండాలని చెబుతూ.. దేహాన్ని దేవాల యంగా భావించి జీవితాంతం ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిచ్చిన మహా త్ముని ఆశయాల కీర్తి శిఖరమైన గాంధీ కొండపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినందుకు చాలా ఆనందంగా ఉందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవా డలోని గాంధీ హిల్‌పై గాంధీ హిల్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, ఏపీ టూరిజం డిపార్టుమెంటు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలె క్టర్ లక్ష్మీశ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా ప్రజలకు యోగాతో కలిగే ప్రయో జనాలను వివరించి జీవితాంతం ఆచరించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఇందులో భాగంగా తొలుత గాంధీ హిల్‌పై నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను నిత్యజీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకుంటూ ఆరోగ్య భారత్ సాకారా నికి కృషిచేయడం ద్వారా మహాత్మునికి నిజమైన నివాళులు అర్పిద్దామన్నారు. కార్యక్రమంలో భాగంగా గాంధీజీ తాత్వికత, యోగా, సాంస్కృతిక వారసత్వా న్ని చాటిచెప్పే ప్రత్యేక ప్లానిటోరియం షో ప్రదర్శించారు. కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. గాంధీ పీసీ కాజా, కార్యదర్శి వై.రామ చంద్రరావు, సభ్యులు శివశంకర్ కస్తూరి, రావి శారద పాల్గొనగా బీహార్ యోగా విశ్వవిద్యాలయ స్వామి భక్తి చైతన్య, ఏపీ టూరిజం ప్రతినిధులు శిల్ప, ప్రసన్నలక్ష్మి, కృష్ణచైతన్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జన్మదిన వేడుకలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ 69వ జన్మదిన వేడుకలను మండలి అభిమానులు కూటమి నేతలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండలి వెంకట కృష్ణారావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. యాచకులకు, దివ్యాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నపరెడ్డి రాందాస్ 40 మంది పారిశుధ్య కార్మికులకు వస్త్ర దానం చేశారు. సాయంత్రం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి వంతెన సెంటర్లో గ్రామస్థులకు 250 జామ మొక్కలు పంపిణీ చేశారు. స్టేట్ బ్యాంక్ సెంటరులో మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీను ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం గాంధీ క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు పురస్కరించుకొని నృత్య, కరాటే పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. తొలుత కూటమి నాయకులు స్థానిక వంతెన సెంటర్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయం, రాజశేఖర స్వామి దేవాలయం, శ్రీ లంకమ్మ అమ్మవారి దేవాలయాలలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, మత్తి శ్రీనివాసరావు, పర్చూరి దుర్గాప్రసాద్, గుడివాక శివరావు, బండే రాఘువ, సింహాద్రి పవన్, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ, జనసేన టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, రాజనాల వీరబాబు, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, రేపల్లె రవీంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## రక్తదాన, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు





**నాగాయలంక మేజర్ న్యూస్ :** స్థానిక ఎమెల్యే మండలి బుద్ధప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నాగాయలకంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 47 మంది రక్తదానం చేయడం జరిగింది.. అదేవిధంగా 60 మంది స్త్రీలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భాగంగా తొలిత కేక్ కట్ చేసి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రక్తదాన శిబిరాన్ని, మండవ బాలవర్ధన్ క్యాన్సర్ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. స్థానిక ఎమ్మార్వో హరినాథ్ రక్తదాన, వైద్య శిబిరాలని పర్యవేక్షించి యువత సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు వెళ్లాలని ఈ కార్యక్రమం నిర్వాహకులు స్థానిక రెడ్ క్రాస్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్ ను, తలసిల రఘు శేఖర్ ను, స్థానిక నాగాయలంక రెడ్ క్రాస్ సభ్యులను, శివ విష్ణు మిత్ర బృందం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. 28 వ సారి రక్తదానం చేసినందుకు లేబాక కొండలుని, టి. శ్రీలక్ష్మిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ కొండపల్లి బాలాజీ, జిల్లా సెక్రెటరీ భవిరి శంకర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో ఘనంగా. డా. మండలి బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు







**కోడూరు మేజర్ న్యూస్ :** కూటమి నాయకులు కార్యకర్తలు మండలి వారి అభిమానులు సోమవారం ఎమ్మెల్యే డా మండలి బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు వేడుక లను ఈరోజు ఉదయం కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోద్యమ సారథి దివిసీమ దర్శనీయులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్.అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు. డా. మండలి బుద్ధ ప్రసాద్. నియోజవర్గ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేలా ఆయనకు శక్తి నివ్వాలని కూటమి నాయకులు భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా కంచి పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు నాట భాషా సంస్కృతుల గురించి ఆలోచించినప్పుడు ఎవరికైనా స్ఫురించేది శాసన సభ్యులు మండలి బుద్దప్రసాద్ పేరే అని కంచి పీఠాధిపతి పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ప్రశంసించారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి పర్యటనలో ఉన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ తిరుపతి శంకర మఠంలో స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కంచి పీఠాధిపతి పూజ్యశ్రీ శంకర విజయేంధ్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ రాజకీయాలలో ఉంటూ సాహిత్య సేవ చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు. అవనిగడ్డ, హంసలదీవిలలో తాము జరిపిన పర్యటనను స్వామి వారు గుర్తు చేసుకున్నారు. కృష్ణా పుష్కరాల సందర్బంలో ప్రచురించిన కృష్ణాతీరం పుస్తకం గురించి స్వామి వారు ప్రత్యేకంగా గుర్తుచేసుకుని, కృష్ణా తీరం పేరిట వెబ్ సైట్ పెట్టి దేశ విదేశాలలో ఉన్న కృష్ణా తీర వాసులను కలిపే కార్యక్రమం కంచి మఠం చేపట్టనున్నట్లు స్వామి వారు తెలిపారు.

## 250 జామ మొక్కలు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ 69వ పుట్టినరోజు సందర్భంగా జనసేన నాయకులు అన్నపురెడ్డి వెంకటస్వామి జామ మొక్కలను పంపిణీ చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక వంతెన సెంటర్లోని స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద విద్యార్థులకు బాటసారులకు దాదాపు 250 జామ మొక్కలను అందజేసి మండలి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిలకలపూడి పాపారావు, మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు యాసం చిట్టిబాబు, పర్చూరు దుర్గాప్రసాద్ బిజెపి నాయకులు జీవీ నాగరాయులు తదితరులు పాల్గొన్నారు

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు



**కోడూరు మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కి కోడూరు మండలం రెండు నెలలుగా దాహార్తి తీరుస్తున్న సందర్భంగా కోడూరు మండల ప్రజల తరఫున తమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ తెలిపారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు కోడూరు మండలం హంసలదీవి గ్రామంలో, హంసలదీవి కట్టకు ఇరువైపులా ఉన్న యానాది కుటుంబాలకు 20వేల లీటర్ ల ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు.

## ఎమెల్యే మండలి పుట్టినరోజుని పురస్కరించుకుని 11వ మెగా రక్తదాన శిబిరం



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో 11వ మెగా రక్తదాన శిబిరాన్నిచిలకలపూడి పాపారావు చేతుల మీదగా ప్రారంభించారు. అవనిగడ్డ శాసన సభ్యులు శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ ఈ మండలి బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కోడూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపములో కోతబోయిన సీతారత్న సాయిబాబా, కోటబోయిన కరుణకుమార్. మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య మరి కూటమి నాయకుల ఆధ్వర్యంలో 11వ మెగా రక్తదాన శిబిరాన్ని అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు చేతులమీదుగా ప్రారంభించారు.

## టీవీ అమ్మకాల్లో రూ.10 వేల కోట్ల మైలురాయిని దాటిన తొలి బ్రాండ్‌గా సామ్‌సంగ్




విజయవాడ మేజర్ న్యూస్ : భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, 2024 క్యాలెండర్ సంవత్సరంలో తమ టెలివిజన్ వ్యాపారం 10 వేల కోట్ల రూపాయల అమ్మకాలను అధిగమించిందని వెల్లడించింది. దీనితో భారత దేశంలో టెలివిజన్ పరిశ్రమలో ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించిన మొదటి బ్రాండ్‌గా సామ్‌సంగ్ అవతరించింది. ప్రీమియం టీవీల విస్తృతమైన పోర్ట్‌ఫోలియో, పెద్ద స్క్రీన్, ఏఐ శక్తివంతమైన టెలివిజన్‌లకు పెరుగుతున్న డిమాండ్ ద్వారా 2025లో రెండంకెల వృద్ధిని సాధించగలమనే నమ్మకాన్ని సామ్‌సంగ్ తెలిపింది.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం



**గన్నవరం, మే 26, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఆర్యవైశ్య ప్రార్థన మందిరం బుద్ధవరం రోడ్డులో మదుపల్లి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండవ సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్న బొకినాల గీతికకు ఫీజు చెల్లించు నిమిత్తం మానవత నుండి రు. 5000 మదుపల్లి బాలకృష్ణ మూర్తి వెయ్యి రూపాయలు సయ్యద్ లాల్ 2000 రూపాయలు కర్రా వరప్రసాద్ రు. 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యం తో బాధపడుతున్న షేక్ మున్నీసాకు వైద్య ఖర్చులు నిమిత్తము రూ 5000 ఆర్థిక సహాయం అందజేయడమైనది నిరుపేదలైన, ఏ ఆధారం లేని వారికి నిత్యావసర సరుకులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అందచేయడమైనది దాత నెక్కలపూడి ఈశ్వరరావు ఆర్థిక సహకారంతో కొల్లూరి మరియమ్మకు కృత్రిమ కాలు వేయుటకు రూ29000 లు చెక్కును హీల్ పారడైజ్ తోటపల్లి వారికి అంద చేయడమైనది. ఈ సమావేశంలో మదుపల్లి బాలకృష్ణమూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, ఉపాధ్యక్షులు కేవీస్ జగదీశ్వరరావు, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, గౌరవ సలహాదారు గన్నే వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ లాల్, సలహాదారు ముక్కామల సుబ్బారావు, కోశాధికారి పొట్లూరు రామకృష్ణారావు, సభ్యులు వివి కృష్ణమోహన్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, నల్లాని చక్రవర్తుల రఘు కుమార్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎంపికైన నూరుశాతం ముప్పాళ్ళ విద్యార్థులు



**చందర్లపాడు, మే 26, మేజర్ న్యూస్:** చదువు అంటేనే కార్పొరేట్, కార్పొరేట్ స్కూలు ఐతేనే చదువు అనుకుంటున్న తల్లిదండ్రుల అపోహ. వేలల్లో ఫీజులు కట్టి చదివిస్తేనే మా పిల్లలకు బంగారు భవిష్యత్తు అని ఆలోచించే ఈ రోజుల్లో కూడా కార్పొరేట్ కు దీటుగా మేమున్నాము అంటూ పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, మంచి ఆహారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు దీటుగా కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు శిక్షణ ఇచ్చి 100% సీట్లు సాధించిన ముప్పాళ్ళ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో 2025- 26 విద్యా సం.నకు గాను సాం ఘిక సంక్షే మ (డా.బి.ఆర్‌అంబేద్కర్) గురుకుల పాఠశాల వారు నిర్వహించిన 5వ తర గతి ప్రవేశ పరీక్షల్లో ముప్పాళ్ళ ప్రాథమిక పాఠశాల నుండి 6గురు విద్యా ర్థులు పరీక్షకు హాజరై 6 గురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమామిళ్ల శివాజీ తెలియజేశారు. మొదటి జాబితాలోనే విద్యార్థులు కొండ్రు శ్రీనిధి, అఖిల, ఉమా రాణి, కుక్కల రేచల్ జెస్సి, ఉప్పెల్లి శ్రీలక్ష్మి, కొమ్ముకూరి అమ్ములు సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేసి అభినం దించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా ఉపాధ్యాయులు అనంత శ్రీనివాసరావు, వాసిరెడ్డి విజయ కుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు తమ పిల్లలను సంసిద్ధులను చేయడం వలన తమ పిల్లలు ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి సీట్లు సంపాదించారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ విప్ సౌమ్య సూచనలతో తొలగిన మంచినీటి ఇబ్బందులు










**మంచినీటి సరఫరా పై కమిషనర్ నిరంతర ప్రత్యేక శ్రద్ధ**

**వేసవిలో సత్ఫలితాలు ఇచ్చిన కమిషనర్ ముందు చూపు**

**సక్రమంగా అన్ని వార్డులకు అందుబాటులో తాగునీరు**

**గతం కంటే పట్టణంలో మెరుగైన మంచినీటి సరఫరా**

**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:**పట్టణంలో గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి వేసవికాలంలో మంచినీళ్ల భూగర్భ జలాలు అడుగంటి మంచినీళ్ల కోసం ట్రాక్టర్లను పెట్టి మంచినీటిని కొనుక్కున్న అపార్ట్మెంట్ వాసులకు,పట్టణ ప్రజలకు నేటి వేసవికాలంలో ఆ బాధ లేకుండా పోయింది.గతంలో ఎండాకాలంలో వార్డుల్లో వారం, పది రోజులకు ఒకసారి వచ్చే మంచినీరు నేడు రోజు విడిచి రోజు రావడం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత డిసెంబర్ నుండే నందిగామ పట్టణ వాసులకు వేసవికాలంలో తాగునీరు ఇబ్బంది రాకూడదు అనే కృతనిశ్చయంతో తాగునీటి సమస్య పరిష్కారానికి కమిషనర్ రూపకల్పన చేశారు. 2.50కోట్ల రూపాయలతో నగరంలో మారుమూల ప్రాంతాలలో పైప్ లైన్లకు కొత్త వాల్ ఏర్పాటు చేసి, షిఫ్ట్ వారిగా మంచినీటి సరఫరా చేయడం,ఆర్ అండ్ బి రోడ్ లో ఉన్నటువంటి వాల్వ్ మార్పుదం, కీసర మునేరు స్కీముల దగ్గర అదనంగా కొత్త బోర్లు వేసి పానెల్స్ వేసి స్విచ్ బోర్డులు ఏర్పాటుచేయడం,డివిఆర్ కాలనీ,ముక్కపాటి కాలనీ, హరిజన వాడ, రైతుపేట కొంత భాగం పైప్ లైన్ వేశారు.ప్రధాన వీధులన్నింటికీ పైప్ లైన్స్ వేయడం మంచినీటి స్కీముల వద్ద అదనంగా బోర్ లైన్ వేయడం పైప్, రైతు పేట సిఎమ్ రోడ్,డివిఆర్ కాలనీలో పైప్ లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన చేయించి ప్రజలకు మంచినీటి సరఫరాలు అంతరాయం లేకుండా చూడటం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలు నుండి వచ్చిన సమస్యలనుఎప్పటికప్పుడు కమిషనర్ పరిష్కరించారు.జనవరిలోనే కీసర, మునేటిలో నీటి ప్రవాహానికి ఆనకట్ట వేసి నీటిని (నిలవజేసి ఇంకుడు గుంటల్లా) కొత్త బోర్లను భూమిలోకి దించడంతో ఇప్పుడు ఆ నీరు నందిగామకు వరప్రదాయంగా మారి నీటి కొరత లేకుండా ఉంది. మున్సిపాలిటీకి ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకునే బాధ తప్పి మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదా అయింది.ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి మినరల్ వాటర్ కొనుక్కునే బాధ తప్పింది ఇన్ని సమస్యలను అధిగమించి రేయింబవళ్ళు కష్టపడిన నందిగామ మున్సిపాలిటీ పట్టణ కమిషనర్ ఇ.వి రమణబాబు, ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందనలు తెలిపారు.

## దేశ సమైక్యతను రక్షించుకుందాం



**నందివాడ, మేజర్ న్యూస్:** గతపదకొండు సంవత్సరాల బిజేపీ పరిపాలనలో దేశం అన్నిరంగాలలోను వెనుకబడిందని సిపిఎం రాష్ట్రనాయకులు యం. హరిబాబు అన్నారు. సోమవారం గుడివాడ సిపిఎం కార్యాలయం లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శివనాగ మల్లేశ్వరరావు అధ్యక్షతనజరిగిన సమైక్యత సదస్సులో ఆయనముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కేంద్రప్రభుత్వందేశంలో ప్రజలమధ్య మతం పేరుతో చిచ్చు పెట్టి లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు.పహల్గాం దుర్ఘటనకు మతం రంగు పులమటం దుర్మార్గమన్నారు.అనంతరం పాకి స్థాన్, భారత్ యుద్ధాన్ని తానే నివారించాననని,ఇరుదేశాల సరిహద్దుసమస్యను పరిష్కరించేదుకు కృషి చేస్తానని అమెరికా అధ్యక్షుడుట్రంప్, ప్రకటిస్తే మోడీ నోరుమెదిపే సాహసం చేయలేదన్నారు. హెచ్1వీసా గడువుముగిసిన భారతీయులను అమెరికా సంకెళ్లు వేసి పంపిస్తే కనీస నిరసన కూడా తెలుపని ప్రధాని, ఉగ్రవాదుల దాడులను ఎన్నికలప్రయోజనాలకు వాడుకోవడం సిగ్గుచేటన్నారు. మోడీ నిరంకుశ విధానాలను దేశంలోని లౌకిక ప్రజాతంత్ర వాదులంతా ఐక్యంగా ప్రతిఘటించి దేశసమైక్యతను, సమగ్ర తను కాపాడు కోవాలని పిలుపిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి ఆర్సిపిరెడ్డి,ఐద్వా కృష్ణాజిల్లా ఉపాధ్యక్షురాలు, పి. రజని, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, సురేంద్ర, మైనారిటీనాయకులు తాజుద్దీన్, పలువురు లౌకిక వాదులు పాల్గొన్నారు.

## నరేష్‌ను కలిసిన జనసేన నాయకులు



**పామర్రు మే 26 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ను పమిడిముక్కల మండలంలోని వివిధ గ్రామాల జనసేన నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేష్ వారితో మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే కుమార్ రాజా సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న నామినేటెడ్ పదవుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం తమ పార్టీ నాయకులకు సరైన ప్రాధాన్యతను ఇస్తోందని, ఇప్పటికే పలువురికి పదవులు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా నరేష్ వారికి వివరించారు. పార్టీ కోసం కష్టపడే వారికి తప్పనిసరిగా పదవులు లభిస్తాయని నరేష్ వారికి తెలిపారు. పార్టీ పటిష్టతకు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా నరేష్ వారిని కోరారు.

## ఎమ్మెల్యే చొరవతో వేగంగా జరుగుతున్న వంతెన నిర్మాణ పనులు



**పమిడిముక్కల మే 26 మేజర్ న్యూస్ :** గత వర్షాకాలంలో కూలిపోయిన వంతెన స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. పమిడిముక్కల మండలం వేల్పూరు నుండి కనుమూరు ఆర్ అండ్ బి రహదారిలో కాలువపై ఉన్న వంతెన గత వర్షాకాలంలో పూర్తిగా కూలిపోయింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కుమార్ రాజా చొరవతో 80 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ వంతెన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని త్వరలో దీనిని పూర్తి చేయనున్నట్లు ఆర్ అండ్ బి ఏ ఈ మల్లికార్జున రావు తెలిపారు. కాగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చొరవ చూపడంతో వెంటనే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయని గ్రామ సర్పంచ్ రత్నం దిలీప్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో కూడా పలు అభివృద్ధి పనులు చేశామని, మరిన్ని పనులు త్వరలో చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## అందరికీ ఆరోగ్యం కూటమి లక్ష్యం



**మొవ్వ (మే 26) మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం నిధులు 50 లక్షలు వ్యయంతోనూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంలో పరుగులు పెడుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా రంజక పాలనను ప్రజలకు మరింత చేరువయ్యేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, ఎంపీపీ కే ఇందిరా జడ్పిటిసి ఆర్ పార్వతి జడ్పీ కోఆప్షన్ సభ్యులు వి పరిశుద్ధ రాజు గ్రామ సర్పంచ్ టీ పూర్ణచంద్రరావు తహసిల్దార్ కే మస్తాన్ ఎంపీడీవో జే విమాదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి డాక్టర్ ఎం వేదరాజ్ డాక్టర్ భగవాన్ సి హెచ్ ఓ డి శంకర్రావు పలువురు సిబ్బంది గ్రామస్తులు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# విజయవంతమైన రైడ్ & సీజర్ ఆపరేషన్



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయనగరంలోని శ్రీ గంగా భవానీ ఆక్వా ఇండస్ట్రీస్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐయస్), విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ వారు విజయవంతంగా సోదాలు, స్వాధీన ఆపరేషన్ నిర్వహించింది, స్టార్ గంగా బ్రాండ్ నేమ్, ఆరోన్ ఆక్వాతో నకిలీ ఐయస్ఐ గుర్తుతో లేబుల్‌లను కలిగి ఉన్న భారీ మొత్తంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (ప్యాకేజ్డ్ నేచురల్ డ్రింకింగ్ వాటర్ కాకుండా) స్వాధీనం చేసుకున్నారు. శ్రీ గంగా భవానీ ఆక్వా ఇండస్ట్రీస్ చెల్లుబాటు అయ్యే బిఐయస్ (ఐయస్ఐ మార్క్) సర్టిఫికేషన్ మార్కుల లైసెన్స్ లేకుండా ప్యాక్ చేయబడిన తాగునీటిని (ప్యాకేజ్డ్ నేచురల్ డ్రింకింగ్ వాటర్ కాకుండా) తయారు చేస్తున్నట్లు కనుగొనబడింది, తద్వారా బిఐయస్ చట్టం 2016లోని సెక్షన్ 17(3)ని ఉల్లంఘించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చట్టం, 2016లోని సెక్షన్ 29తో కలిపి చదివిన సెక్షన్ 17(3) ప్రకారం, పైన పేర్కొన్న కంపెనీపై క్రిమినల్ ఫిర్యాదు దాఖలు చేయడానికి చర్య తీసుకోబడుతుంది. ఈ చట్టం ప్రకారం మొదటి ఉల్లంఘనకు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల కంటే తక్కువ కాకుండా జరిమానా విధించబడుతుంది, రెండవ, తదుపరి ఉల్లంఘనలకు ఐదు లక్షల రూపాయల కంటే తక్కువ కాకుండా జరిమానా విధించబడుతుంది, కానీ కోర్టు నిర్ణయించిన విధంగా ఉత్పత్తి చేయబడిన లేదా విక్రయించబడిన లేదా విక్రయించడానికి లేదా అతికించడానికి లేదా వర్తింపజేయడానికి అందించే వస్తువులు లేదా వస్తువుల విలువకు పది రెట్లు వరకు పొడిగించబడుతుంది.తయారీదారులు లేదా రిటైలర్లు నకిలీ వస్తువులను పంపిణీ చేయకుండా, విస్తృత ప్రజలను తప్పుదారి పట్టించకుండా నిరోధించడానికి, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ దుర్వినియోగం యొక్క సమాచారం ఆధారంగా శోధన, స్వాధీన కార్యకలాపాలను ప్రారంభిస్తోంది. వినియోగదారులు ఉత్పత్తిని కొనుగోలు చేసే ముందు, బిఐయస్ కేర్ యాప్ ద్వారా లైసెన్స్ స్థితిని నిర్ధారించుకోవాలి.బీ అది సస్పెండ్ అయినట్లు/వాయిదా వేయబడినట్లు /గడువు ముగిసినట్లు తేలితే, మీరు ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. ఏదైనా ఉత్పత్తులపై బిఐయస్ స్టాండర్డ్ మార్కుల (ఐయస్ఐ మార్క్, బిఐయస్ రిజిస్ట్రేషన్ మార్క్, బిఐయస్ హాల్‌మార్క్ 22K916XXXXXX, బిఐయస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ సర్టిఫికేషన్‌లు) దుర్వినియోగం గురించి ఏదైనా సమాచారాన్ని బ్యూరోకు ఇమెయిల్ లేదా లేఖ ద్వారా లేదా బిఐయస్ కేర్ యాప్ (గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) ద్వారా అందించవచ్చు. సమాచారం యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయియనిడి వివేక్ వర్ధన్ రెడ్డి,సైంటిస్ట్ సి/ డిప్యూటీ డైరెక్టర్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వివరించారు. **మెయిల్ ఐడి:** Vibobis@bis.gov.in

## విత్తన షాపులను వ్యవసాయ శాఖ తనిఖీలు





**జగ్గయ్యపేట మే 26 మేజర్ న్యూస్ :** పట్టోటణంలోని విత్తనం షాపులను జగ్గయ్యపేట ఏడి ఏ భవాని తనిఖీ చేశారు. విత్తన షాపు లైసెన్స్, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు,పీసీలు ఇన్వాయిసులు, తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ధర ఎంఆర్పి 901 రూపాయలుగా నిర్ణయించబడింది. కావున విత్తనాలు ఎంఆర్పి కి అమ్మ వలసిందిగా సూచించారు. రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు బిల్స్ జాగ్రత్తగా భద్రపరచుకోవాల్సిందిగా తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా విత్తనాలు లూసుగా తెల్ల గుడ్డ సంచుల్లో అమ్మినట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు.రైతులు విత్తనాలు వేసేముందు తప్పనిసరిగా మొలక శాతం పరీక్షించుకోవాలని, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ లోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లో రైతులకు ఉచితంగా విత్తన పరీక్షలు చేయబడును కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవల్సిందిగా తెలియజేశారు. ఖరీఫ్ సీజనుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏడిఏ భవాని, ఏవో వరలక్ష్మి పాల్గొన్నారు.

## మహానాడులో యువ పారిశ్రామికవేత్త, టీడీపీ నేత బొబ్బా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత బొబ్బా గోవర్ధన్ పాల్గొని ఏర్పాట్లలో పాలు పంచుకున్నారు. మహానాడు కమిటీ ముఖ్యులు, సీనియర్ నేతలు పూసలపాటి అశోక్ గజపతి రాజు, వైవీబీ రాజేంద్ర ప్రసాద్ లతో కలిసి కడపలో మహానాడు ఏర్పాట్లు లో పాలుపంచుకున్నారు.. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి మహానాడు కార్యక్రమానికి వెళ్లే కార్యకర్తల కోసం ప్రత్యేక బస్సులు, కార్లు ఏర్పాటు చేసిన గోవర్ధన్ కడప వచ్చే కార్యకర్తలకు కావాల్సిన సదుపాయాలు సమకూర్చుతున్నారు. బొబ్బా చొరవతో ఇప్పటికే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లగా మహానాడు బహిరంగ సభకు వెళ్లే వారికోసం 28 వ తేదీ సాయంత్రం కూడా ఆరు మండలాల నుంచి లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశారు.





## కనుల పండుగగా స్వామివారి దివ్య కళ్యాణం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక శివాలయంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖర్ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది కళ్యాణ మహోత్సవం లో భాగంగా సోమవారం ఉదయం బింబు తీర్థం, బలిహరణ, అభిషేకాలు హోమకృతువు కార్యక్రమాలను నిర్వహించారు.సాయంత్రం ఆది దంపతులను గ్రామోత్సవం నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి వేకువజామునే ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివార్లకు లింగార్చన లలిత సహస్రనామ పారాయణం సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 4000 మంది భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## ఒంగోలులో ఎమ్మెల్యే కుమార్ రాజాను సత్కరించిన మురళీకృష్ణ దంపతులు



**పామర్రు మే 26 మేజర్ న్యూస్ :** కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి వెళ్లే మార్గమధ్యలో ఒంగోలులో మండవ మురళీకృష్ణ (మొవ్వ గ్రామ వాస్తవ్యులు) నివాసంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఇతర నాయకులకు ఆతిథ్యాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం మురళీకృష్ణ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే బృందానికి మురళీకృష్ణ దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజాను మురళీకృష్ణ దంపతులు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర తదితరులు ఉన్నారు.

## ఐక్యూ నుంచి ఐక్యూ నియో10 లాంచ్




**విజయవాడ, మే 26, మేజర్ న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన లేటెస్ట్ పవర్ హౌస్ ఐక్యూ నియో 10ను లాంచ్ చేసింది. యువ నిపుణుల నుండి భారీ–పనితీరు వినియోగదారుల వరకు యువత కోసం రూపొందించబడింది.ఇది దాని మార్గదర్శక డ్యూయల్–చిప్ ఆర్కిటెక్చర్, మెరుగైన శీతలీకరణ వ్యవస్థ, మొదటి ఆవిష్కరణలతో ఈ విభాగంలో కొత్త బెంచ్మార్కు సెట్ చేస్తుంది. ఐక్యూ నియో10 భారతదేశపు మొట్టమొదటి స్నాప్డ్రాగన్? 8ఎస్ జెన్ 4 చిప్సెట్తో వస్తుంది, శక్తివంతమైన 7000 ఎంఏహెచ్ బ్యాటరీని స్లిమ్ డిజైన్లో ఏకీకృతం చేస్తుంది. ఐక్యూ నియో10 8+128 జిబి వేరియంట్ ధర రూ.31,999 (నికర ప్రభావవంతమైన ధర: రూ 29,999), 8జ256 వేరియంట్ ధర రూ.33,999(నికర ప్రభావవంతమైన ధర:రూ.31,999), 12+256 జిబి వేరియంట్ ధర రూ.35,999(నికర ప్రభావవంతమైన ధర: రూ.33,999), 16+512 జిబి వేరియంట్ ధర రూ.40,999(నికర ప్రభావవంతమైన ధర: రూ.38,999). ఇది ఇన్ఫెర్నో రెడ్, టైటానియం క్రోమ్ అనే రెండు రంగులలో లభిస్తుంది. అదనంగా, ఐక్యూ నియో 10 ఈరోజు నుండి ప్రీ–బుకింగ్ కోసం అందుబాటులో ఉంది, జూన్ 3, మధ్యాహ్నం 12 గంటల నుండి ఐక్యూ ఈ స్టోర్, అమెజాన్.ఇన్ లో అమ్మకం ప్రారంభమవుతుంది. ఐక్యూ నియో 10 ను ప్రీ–బుక్ చేసుకునే కస్టమర్లు ఉచిత ఐక్యూ టిడబ్ల్యుయస్ 1ఇని అందుకుంటారు.

## పమిడిముక్కల బ్రాంచ్‌లో 76శాతం రుణాల వసూళ్లు



**పమిడిముక్కల మే 26 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు పమిడిముక్కల శాఖలో ఈ ఏడాది ఇప్పటివరకు 76 శాతం రుణాలను వసూలు చేసినట్లు మేనేజర్ టి.ఉదయ్ కుమార్, సూపర్వైజర్ సీతారామశర్మలు తెలిపారు. తమ బ్రాంచ్ పరిధిలో 52 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చామని, ఇందులో 40 కోట్ల 15 లక్షల రూపాయలు ఇప్పటివరకు వసూలు చేసినట్లు వారు తెలిపారు. రైతులు నూరు శాతం రుణాలు వసూళ్లకు సహకరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. రుణ వసూళ్ల శాతమును బట్టి వచ్చే ఖరీఫ్ నాటికి రుణ మొత్తాలను పెంచే అవకాశం ఉంటుందని కావున రైతులు పూర్తిస్థాయిలో రుణాలు చెల్లించాలని వారు కోరారు.

## మహానాడుకు తరలి వెళ్లిన తెలుగు యువత



**నందిగామ, మే 27, మేజర్ న్యూస్ :** కడపలో మూడు రోజులు జరుగుతున్న మహానాడుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచన మేరకు నందిగామ నియోజకవర్గం నుండి తెలుగు యువత కదలి నందిగామ పట్టణంలోని రైతుపేట టీడీపీ కార్యాలయం నుండి తెలుగు యువత నాయకులు సజ్జ అజయ్, చావా సతీష్, కంఠమనేని హరికిరణ్, చింతొటి మల్లేశ్వరరావు, గంగ ఆధ్వర్యంలో భారీగా యువత పాల్గొన్నారు. భారీ ఎత్తున స్లోగన్స్ ఇస్తూ కార్లకు జెండాలు కట్టి ఉత్సాహంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగు యువత మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎక్కడ మహానాడు ఉన్న తప్పకుండా వెళుతున్నామని, మొదటిసారిగా కడపలో జరుగుతున్న మహానాడుకు వెళ్లడం ఆనందంగా ఉందని, ఈ మహానాడులో పలు తీర్మానాలు అమలు చేస్తారని, నారా లోకేష్ కు పార్టీలో మంచి పదవి ఇస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన



**పెదపారుపూడి మే 26 మేజర్ న్యూస్ :** వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని యలమర్రు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి జె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులచే ఈ సందర్భంగా కథలు చదివించడం, చెస్సు క్యారమ్స్ వంటి ఆటలు ఆడించడం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించాలి







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందుతున్న అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత సమయంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా విని సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను వీలైనంతవరకు సానుకూలంగా, పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారంగా కలెక్టరేట్లో మొత్తం 145 అర్జీలు స్వీకరించారు. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు మచిలీపట్నం కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని, విధుల నుండి తొలగించిన కాంట్రాక్టు కార్మికులందరినీ విధుల్లోకి మరలా తీసుకోవాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగులకు జీతభత్యాలు సక్రమంగా చెల్లించాలని, సొంత గనులు కేటాయించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,117 అర్జీలు అందగా, ఇప్పటివరకు 21,269 అర్జీలు పరిష్కరించామని మిగిలిన 1848 అర్జీలు కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రజల్లో సంతృప్తి లేదని, జిల్లాలో మంచి అభిప్రాయం లేదన్నారు. ఇంకా కొత్త కొత్త సమస్యలు కొనసాగుతున్నాయన్నారు ఇది చాలా విచారించదగ్గ విషయం అన్నారు. మొదట్లో బాగున్నప్పటికీ తరువాత రాను రాను ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందన్నారు. తన వద్ద సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎండార్స్మెంట్లు సంతకాలు చేయించుకొని సంబంధిత అర్జీదారులకు పంపడం లేదని తెలుస్తోందన్నారు. అర్జీలపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అర్జీదారులకు తప్పనిసరిగా సమాధానం తెలుగులో పంపాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులతో మాట్లాడే ఉద్యోగులు కఠినంగా ప్రవర్తించడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇకపై ఎవరైనా సరే ఓపికగా మర్యాదపూర్వకంగానే అర్జీదారులతో మాట్లాడాలని స్పష్టం చేశారు. కింది స్థాయి ఉద్యోగులకు అర్జీదారులతో సావధానంగా మాట్లాడే విధానం గురించి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూసుకోవలసిన బాధ్యత అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. యోగాంధ్ర కార్యక్రమం ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, ప్రతి ఒక్క ఉద్యోగి తన పేరును నమోదు చేసుకోవాలని జిల్లా అధికారులు ఆ దిశగా దృష్టి సారించి ఉద్యోగులందరూ నమోదయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో ఎంపీడీవో యోగ పట్టణ, మండల స్థాయి కమిటీలకు చైర్మన్గా వ్యవహరిస్తారని వారు సూచించిన విధముగా మిగిలిన అధికారులు తప్పని సరిగా నడుచుకోవాలన్నారు. సంయుక్త కలెక్టర్ నోడల్ అధికారిగా జారీ చేసే సూచనలు, సలహాలు విధిగా పాటించాలన్నారు. ఈ నెల 27వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జడ్పీ కన్వెన్షన్ హాల్ నుండి సాయిబాబా దేవాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని అందులో జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ ర్యాలీకి కావలసిన ఏర్పాట్లు మున్సిపల్, ఆయుష్ శాఖలు పర్యవేక్షించాలన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతులను డీఈఓ డిపిఓ పోలీస్ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారుయోగ పై రాష్ట్రస్థాయి కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నామని ప్రతి జిల్లాకు ఒక ఇతివృత్తంతో నిర్వహించడం జరుగుతుందని మన కృష్ణా జిల్లాకు 5000 మంది ఆటో, లారీ రవాణా సంఘాలతో నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం త్వరలో ఒక సమావేశాన్ని వారితో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. యో గాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామాలు వంటి యోగా ప్రోటోకాల్ పై పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికి తిరిగి యోగాంధ్ర కార్యక్రమం లో ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఇన్చార్జి సీఈవో ఆనందకుమార్, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పి డీలు శివప్రసాద్, హరిహర నాథ్, సాయిబాబు, పంచాయతీరాజ్ ఎస్. ఈ .రమణారావు, ఆర్డబ్ల్యూఎస్., రహదారులు భవనాలు ఈఈ లు నటరాజు, లోకేష్, డీఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిపిఓ అరుణ, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును శాశ్వతంగా పరిష్కరించాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 20 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధం చినవి 5, ఇంజనీరింగ్ 9, రెవెన్యూ సంబంధించినవి 1, వైద్య & ఆరోగ్యం 4, ఎస్టేట్ మొత్తం కలిపి 20 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్ తో పాటు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి సత్యనారాయణ, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81 ఫిర్యాదులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 81 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 39, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 07, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 07, దొంగతనాలకు సంబంధించినవి 04, కొట్లాటకు సంబంధించినవి 05, సైబర్ నేరాలకు సంబంధించి 05, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 14, మొత్తం 81 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.



## వాహనదారులకు
# ఇబ్బంది లేకుండా చేస్తాం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వాహనదారులకు ఏ ఈ రకంగా ఇబ్బంది లేకుండా చేస్తామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు మండల పరిధిలోని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానముకు వెళ్లే రహదారి పగిలిపోయి గ్రామస్తులకు వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని సర్పంచి తెలియజేయగా వెంటనే సర్పంచ్ పంచాయతీ రాజ్ డి ఈ సురేష్ కుమార్ కు తెలియజేయడంతో సోమవారం సర్పంచ్ డి ఈ ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ పులిగడ్డ పంచాయతీ సెక్రెటరీ బి అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ లు రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకు వాహనదారులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999